రహా 'దారుణం'

- బురద, గుంతలమయంగా తీగలపల్లి రోడ్డు
- రాకపోకలకు అవస్థలు
- పీఆర్ఎల్ఐ కాంట్రాక్టర్లు, ఆర్అండ్‌బీ అధికారుల అలసత్వం

కోడేరు, సెప్టెంబర్ 25: మండలంలోని తీగలపల్లి రోడ్డు బురదమయంగా మారి వాహనాలు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని మండల ప్రజలు వాపో తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్డుపై ఉన్న గుంతల్లో వర్షపు నీరు మలిచి వాహనాలు వెళ్ల డానికి తీవ్ర అసౌకర్యంగా మారిందని ఆరోపిస్తున్నారు. మండలంలోని తీగలపల్లికి సమీపం నుంచి ఏదుల రిజర్వాయర్ (వీరాంజనేయ) కట్టపై నీరు నిల్వ ఉండడంతో ఆర్టీసీ బస్సుల తోపాటు ఇతర వాహనాలు ద్విచక్రవాహనాలు సైతం వెళ్ల డానికి ఇబ్బందిగా మారింది. వర్షాలకు పెద్దపెద్ద గుంతలు పడడంతో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే వాహన చోదకులు భయపడుతున్నారు. ఈ రోడ్డు ఇలా కావడానికి ప్రధాన కారణం పాలమూరు- రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో భాగంగా తీగలపల్లి శివారులోని వీరాంధ్ర చెరువు ఏదుల రిజర్వాయర్ (వీరంజనేయ) నిర్మాణం చేప ట్టిపందున బీటీ రోడ్డు ఈ రిజర్వాయర్ కట్టలో మునిగిపోయింది. అనంతరం కాంట్రాక్టర్లు రిజర్వాయర్ కట్టపై రోడ్డుమార్గాన్ని ఏర్పాటు చేశారు. బీటీ వేయక పోవడంతో చిన్నపాటి వర్షాలకు నీళ్లు మలిచి వాహనాలు వెళ్ల డానికి ఇబ్బందికరంగా మారింది. ఆర్అండ్‌బీ అధికారులకు ఈ రోడ్డు దుస్థితి గురించి ఎన్నో సార్లు విన్నవించినా పాల మూరు ప్రాజెక్టు పనులు చేసిన కాంట్రాక్టర్లు చేయాలని దాట వేస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. పీఎల్ఆర్ఐ కాంట్రాక్టర్లు, ఆర్అండ్‌బీ అధికారుల మధ్యన పడి ఈ రోడ్డు నిర్మాణాన్ని ఎవరూ పట్టిం చకోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని మండల ప్రజలు కోరు తున్నారు.

ఏదుల రిజర్వాయర్ కట్ట కింది భాగంలో రోడ్డు దుస్థితి

తీగలపల్లి సమీపంలో గుంతలమయంగా మారిన రోడ్డు

వాన వచ్చిందంటే ఇదే దుస్థితి

ప్రతీసారి వర్షాకాలం వచ్చిందంటే ఈ రోడ్డుపై ఇదే దుస్థితి. రోడ్డుపై గంతలుపడి బురదగా ఉండడంతో ఇబ్బందికరంగా మారింది. నాగర్‌కర్నూల్ పట్టణానికి వెళ్లాలంటే తీగలపల్లి నుంచి వెళ్లే వాళ్లం. ఇప్పుడు ఆర్టీసీ బస్సులు ఏదుల మీదుగా పోతుండడంతో పెద్దకొత్తపల్లికి వెళ్లి నాగర్‌కర్నూల్‌కు పోతున్నం. అధికారులు ఈ రోడ్డుపై బీటీ నిర్మాణం చేయనందున బస్సులు, ఇతర వాహనాలు వెళ్ల డానికి ఇబ్బందులు పడు తున్నారు. జిల్లా అధికారులు వెంటనే చొరవ తీసు కొని రోడ్డుకు మరమ్మతు చేయాలి.

– కుర్మయ్య, బావాయిపల్లి కోడేరు మండలం.

రోడ్డును బాగు చేయాలి

మండలంలోని తీగలపల్లి నుంచి రిజర్వాయర్ కట్ట వరకు ఉన్న రోడ్డును అధికారులు వెంటనే బాగు చేయాలి. రోడ్డు సక్రమంగా లేక పోవడంతో ఆర్టీసీ బస్సులు, బైకులు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. రోడ్డు బాగుంటేనే వాహనాలు వెళ్తాయి. రోడ్డు బాలేనప్పుడు వాహనాలు ఎలా పోతయి. ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలనన్నా కనీసం పూడ్చడంలేదు. యేటా మరమ్మతులు చేయక పోవడంతో రోడ్డు ఈ విధంగా మారింది. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఈరోడ్డును మంచిగా చేయాలి.

– నర్సింహ, బావాయిపల్లి, కోడేరు మండలం

నిరుపేదలకు ఉచితంగా న్యాయసహాయం

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక

జడ్జికి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

తిమ్మాజిపేట,సెప్టెంబర్ 25: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా నిరుపేదలు, ఎస్సీ, ఎస్టీ మహిళలు, ఆర్థిక స్థోమత తక్కువగా ఉన్నవారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పుట్టా మౌనిక తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టాలని, ఉపాధ్యాయుల తరగతి గదిలో చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా ఆకలింపు చేసుకుని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లి తండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలన్నారు. సెల్‌ఫోన్‌లు, ఇతర సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, చెడును పక్కన పెట్టాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సమస్యలు ఎదురైతే వాటని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ సందర్భంగా చట్టాల గురించి వివరించారు. ఈనెల 28న జరగనున్న 3వ లోక్ అదాలత్ పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. సదస్సులో న్యాయవాదులు శ్యాంప్రసాద్‌రావు, రాంచందర్, శ్రీరాం ఆర్యా, భవానీబాయి, ఖాజా అబ్దుల్ రహీం, జీహెచ్ఎం సత్యనారాయణశెట్టి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిమడుగులో నిత్యాన్నదానం ప్రారంభిస్తాం

- ఆలయ చైర్మన్ రాములునాయక్

ఆలయంలో పర్యటిస్తున్న చైర్మన్ రాములు

అచ్చంపేట, సెప్టెంబర్ 25: నల్లమల లోని మద్దిమడుగు ఆలయంలో భక్తులకు నిత్యాన్నదానం పథకం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ రాములునాయక్ పేర్కొన్నారు. బుధవారం మద్దిమడుగు ఆలయంలో ఈవో రంగాచారితో కలిసి పరిసరాలు పరిశీలించారు. ఆలయం పక్కన కొబ్బరికాయలు విక్రయిస్తున్న స్థలాన్ని మార్చి నిత్యాన్నదాన సత్రాన్ని రోడ్డు ముందు భాగంలో ఏర్పాటు చేసేవిధంగా పరిశీలించారు. మైసమ్మ ఆలయం చుట్టూ ప్రహరీ, ఆర్చిగేట్, సలారం, ఆంజనేయస్వామి ఆలయం లోపల గ్రానైట్ ఫ్లోరింగ్ నిర్మాణం, డార్మెంటరీ నిర్మాణం, ఆలయం చుట్టూ సీసీరోడ్డు వేయించడం, ఆలయానికి సంబంధించిన స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. నూతన పాలక వర్గం ఆలయ అభివృద్ధికి ముందుంటుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకునే జాగ్రత్తలపై చర్చించినట్లు తెలిపారు. భక్తులను అదనంగా స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులను సూచించారు. ఆయన వెంట ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్యశాస్త్రి, నాయకులు వెంకట్రాం తదితరులు ఉన్నారు.

వన్యప్రాణులను సంరక్షించడం బాధ్యత

- అటవీ విద్య, ప్రజాసంబంధ అధికారి శ్వేత

అవగాహన కల్పిస్తున్న అధికారి శ్వేత

అమ్రాబాద్ సెప్టెంబర్ 25: అడవి జంతువులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అటవీ విద్య, ప్రజాసంబంధ అధికారి శ్వేత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ అధ్యక్షతన జంతుశాస్త్ర అధ్యాపకులు సుష్మ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ.. వన్యప్రాణులను కాపాడేందుకు మనం నిత్య జీవితంలో వాడే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలన్నారు. సులభంగా మట్టిలో కలిసి కరిగిపోయే సంచులనే ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా పర్యావరణానికి అందులో జీవిస్తున్న వన్యప్రాణులకు శ్రేయస్కరమని భూగర్భజలాలను కాపాడుకోవడానికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహితం అనే విషయాన్ని పరిగణలోకి తీసు కొని విద్యార్థులు సృజనాత్మకంగా మట్టి బాటిల్స్‌ను తయారు చేసి విక్రయించడం వల్ల విద్యార్థులకు స్వయం ఉపాధి, ప్లాస్టిక్‌ర హిత వాతావరణం ఏర్పర్చడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ మదన్మోహన్ సూచించారు. కార్యక్రమంలో ఐక్యూసీకో ఆర్డినేటర్ గోపాల్, అకాడమిక్ కో ఆర్డినేటర్ రాధ, చంద్రయ్య, రమేశ్, శంకరయ్య, ఆంజనేయులు, మహేశ్, శ్రీకాంత్, శ్యామ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS06UC-5191	TATA ACE XL	2018

పై వాహనం తేది : 27-09-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

ఫార్మసిస్టుల సేవలు కీలకం

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

కేక్ కటింగ్‌చేస్తున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 25: రోగుల ఆరోగ్య సమస్యలను మెరుగుపరచడంలో ఫార్మసిస్టుల సేవలు విలువైనవని డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని, మందుల తయారీ నుంచి నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించడం, వ్యాధిగ్రస్తులకు మంచి మందులు విని యోగంపై అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎనలేదన్నారు. ఫార్మసిస్టుల దినోత్సవం కేక్ కట్ చేసి, ఫార్మసిస్టులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి వెంకట దాసు, ప్రోగ్రాం అధికారులు రవికుమార్‌నాయక్, శ్రీనివాసులు, లక్ష్మణ్, కృష్ణమోహన్, ప్రభుత్వ ఫార్మసిస్టుల సంఘం అధ్యక్షుడు సురేశ్‌కుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్, బాలరాజు, కుమార్, కుమారాచారి, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, సెప్టెంబర్ 25: మున్సిపాలిటీలోని సంజా పూర్‌కు చెందిన లక్ష్మమ్మ కుటుంబాన్ని బుధవారం చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు లక్ష్మమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం లక్ష్మమ్మ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. మున్సిపల్ చైర్మన్ వెంట సంజాపూర్ వాసులు రాజు, బాలచంద్రయ్య, శ్రీను, బక్కయ్య, బీఆర్ఎస్ నాయకులు మాధవరెడ్డి,రఘు ఉన్నారు.

వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం

కార్మికులను పరీక్షిస్తున్న వైద్యాధికారి మంజుభార్గవి

చారకొండ, సెప్టెంబర్ 25: వ్యక్తిగత శుభ్రతోపాటు పరిసరాలు పరిశుభ్రత తోనేఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్, మండల వైద్యాధికారి మంజుభార్గవి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పీహెచ్సీలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీపీలో పనిచేస్తున్న కార్మికులు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అనంతరం రోడ్డుకిరువైపులా కంపచెట్లను తొలగించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, సీహెచ్‌వో శేఖర్‌రెడ్డి, హెచ్ఈవో ఎన్డీవీ చారి, పంచాయతీ కార్యదర్శులు గణేశ్, రవిశంకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా న్యాయమూర్తి రాజేశ్‌బాబు

కల్వకుర్తి, సెప్టెంబర్ 25: లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుంటూ రాజీమార్గంతో ప్రశాంత జీవనం గడపాలని జడ్జి రాజేశ్‌బాబు పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈనెల 28న నిర్వహించనున్న మెగా లోక్‌అదాలతు విజయవంతం చేయాలని న్యాయమూర్తి సూచించారు. బుధవారం కల్వకుర్తి మున్సిఫ్ కోర్టులో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణానికి పచ్చదనం-పరిశుభ్రత రెండు కండ్లని పేర్కొన్నారు. మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా శిథిలావస్థకు చేరిన కోర్టు భవనాన్ని పరిశీలించారు. అంతకు ముందు కల్వకుర్తి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జిలు శ్రీదేవి, కావ్య, కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీఎస్పీతో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న జడ్జి రాజేశ్‌బాబు

తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు వహించాలి

- జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్

అమ్రాబాద్, సెప్టెంబర్ 25: మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీటి సరఫరాలో సిబ్బంది జాగ్రత్తలు వహించాలని జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమానికి డీఎల్పీవో వెంకటప్రసాద్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు అందించే తాగునీటి సరఫరాలో వాటర్ క్లోరినేషన్, పైప్‌లీకేజీలు, సింగల్‌ఫేస్ మోటర్ల పర్యవేక్షణ వంటి వాటిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున నీటిలో చేరిన ఒండును ఫిల్టర్ చేసి ఎలాంటి క్రిమికీటకాలు లేకుండా క్లోరినేషన్ చేసి విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీడీవో వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, ఉమ్మడి మండలాల తాగునీటి సరఫరా సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

లింగాల, సెప్టెంబర్ 25: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. స్థానిక రైతువేదికలో తాగునీటి సరఫరా సహాయకులకు బుధవారం రెండోరోజు శిక్షణ తరగతులు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి గ్రామాల్లో సకాలంలో తాగునీటిన సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలరాంనాయక్, మిషన్ భగీరథ సహాయకులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో శిక్షణ అందిస్తున్న డీపీవో రామ్మోహన్

లింగాలలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఆంజనేయులు

జాబ్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 25: జాబ్‌డ్రైవ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ప్రభుత్వ కోఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని బుధవారం ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో TECHBEE కార్యక్రమం కోసం 2022-23, 2024 విద్యా సంవత్సరంలో Bi.P.C., CEC, HEC, ఒకేషన్‌లో పూర్తిచేసి 75% మార్కులు ఉన్న విద్యార్థులకు ఈనెల 30వ తేదీన జాబ్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో మెగా జాబ్‌డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు పదోతరగతి, ఇంటర్ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్, ఫొటో, ఆండ్రాయిడ్ ఫోన్‌తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు ఫోన్ నెం.8317638406 లో సంప్రదించాలని సూచించారు.

రేషన్ దుకాణంపై విచారణ

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 25: మండలంలోని ఆవంచలో రేషన్‌దుకాణం(13)పై బుధవారం సివిల్ సప్లయ్ జిల్లా అధికారి శ్రీనివాసులు విచారణ చేపట్టారు. జూలైలో అధికార తనిఖీలో దుకాణంలో ఎక్కువ బియ్యం దొరకడంతో అధికారులు సీజ్ చేశారు. దీనిపై రేషన్ డీలర్ విజ్ఞప్తి చేయడంతో అధికారులు అదనపు బియ్యం ఎక్కడి నుంచి వచ్చాయని అడిగారు. దీంతోపాటు గ్రామస్తుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పూర్తివివరాలకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విచారణలో తాసీల్దార్ రామకృష్ణయ్య, ఆర్ఐ రవిచంద్ర, సీనియర్ అసిస్టెంట్ ఆలిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆవంచలో విచారణ చేస్తున్న అధికారులు

రహీంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 25: మండలంలోని వేపూర్ యూపీఎస్ ఉపాధ్యాయుడు రహీంను బుధవారం పలువురు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు రహీం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడంతో తోటి ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు బాషా, మురళీమనోహర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోను సవరించాలి

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 25: ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోను సవరించాలని బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. బుధవారం అచ్చంపేటలోని బీటీఏ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో అనేది క్షేత్రస్థాయిలోని అంశాలను పరిగణలోకి తీసుకోకుండా అశాస్త్రీయ మైన బహుళ తరగతి బోధన చేసేలా ఉందన్నారు. 10వరకు విద్యార్థులుంటే ఒక ఉపాధ్యాయుడు, 11నుంచి 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు, 90 వరకు విద్యార్థులుంటే ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలన్నారు. అయితే ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలని జీవోలో పేర్కొన్నారని, ప్రాథమిక స్థాయిలో ఐదు తరగతులకు మొత్తం 18 సబ్జెక్టులను 1, 2, 3 ఉపాధ్యాయులు బోధించడం సాధ్యం కాదని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలంటే తరగతి ఒక టీచర్‌తోపాటు హెచ్ఎంను నియమించాలని.. దానికి అనుగుణంగా జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్, నాయకులు శ్రీనివాసులు, భూపతికుమార్, రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్

సాయుధ దళ వస్తువులకు వేలం

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 25: నాగర్‌కర్నూల్ జిల్లా పాత పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్టోర్‌లో ఉన్న సాయుధ దళ పాత వస్తువులకు ఈనెల 30వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ జగన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. శామినాయా టెంట్స్ 3, 10 ఎంబీ టెంట్స్ 8, డ్రాగన్ లైట్స్ 11, పీసీ హెల్మెట్స్ 7, హ్యాండ్ కప్స్ 6, 4 ఎంఎం టెంట్ 1, 2 ఎంఎం టెంట్1, హిల్ టెంట్1, టార్చిలైట్ 3, బాడీ ప్రొటెక్టర్ 6, పోలీస్ కార్బన్ లాటీస్ 45, ప్లాస్టిక్ వైర్స్ 52 నిల్వ ఉన్నాయని, వీటికి వేలం వేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు ఈనెల 30న ఉదయం 11 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

బల్మూరు,సెప్టెంబర్ 25: మండలంలోని చెన్నారంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాటర్‌ప్లాంట్ అప్పటి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రారంభిస్తే ఈనెల 23న గుర్తు తెలియని దుండగులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని.. వారిని పట్టుకొని శిక్షించాలని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మల్లేశ్ బుధవారం కోరారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని బల్మూరు ఎస్సై గురు స్వామికి సమాచారం ఇవ్వడంతో ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

6న ఐజేయూ డివిజన్ సమావేశం

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 25: వచ్చేనెల 6వ తేదీన అచ్చంపేటలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నల్లమలలో నిర్వహించే సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలి, రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మిర్యాల కర్ణయ్య, రాష్ట్ర, జిల్లా బాధ్యులు హాజరుకానున్నారని తెలిపారు.

ప్లాట్ల పత్రాలు అందజేయాలి

చారకొండ, సెప్టెంబర్ 25: మండల కేంద్రంలోని ప్లాట్లకు 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఈసీ, లేఅవుట్ పత్రాలను మూడు రోజుల్లో పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని కార్యదర్శి గణేశ్ బుధవారం పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వ్యాసరచనలో ఎస్సీ గురుకుల విద్యార్థులు

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 25: మండలకేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో స్వేరోస్ విస్డం లిగ్ ఆధ్వర్యంలో సమాజంలో మాదకద్రవ్యాల నివారణ చర్యలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వచ్చేనెల గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు జిల్లా ప్రతినిధి రాము తెలిపారు.

సగరులు ఐక్యంగా ముందుకుసాగాలి

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 25: సగరులు ఐకత్యంగా ఉంటూ రాజకీయసాధికారత సాధించాలని సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో డివిజన్‌లోని ఆయా గ్రామాల సగరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. వచ్చేనెల 6న జరగనున్న సగర సంఘం జిల్లా ఎన్నికల్లో సగరులు ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా సగరులను బీసీ(డీ) నుంచి బీసీ ఏ జాబితాలో చేర్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వివేకానంద, వెంకటయ్య, భీమయ్య, రంగారెడ్డి, వేణు, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★కల్వకుర్తిలో 150 గజాల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. 40 అడుగుల రోడ్ మరియు 700 మీటర్ల నుండి MBNR X రోడ్. రేటు: 50 లక్షలు. సెల్ నెం.: 9010333505.
NT-335168

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచ